పార్ట్ టైమ్ జాబ్స్ ఇప్పిస్తామంటే నమ్మొద్దు

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, మే 15 : పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబితే ఎవరూ నమ్మొద్దని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలోని ఓ మండలంలో గుర్తుతెలియని సెల్ నంబర్‌కు వాట్సాప్‌లో అమ్మాయి డీపీ పెట్టుకొని, పార్ట్‌టైమ్ జాబ్ కావాలా? అంటూ మెస్సేజ్ పెట్టారు. దీంతో ఆకర్షితుడైన ఓ వ్యక్తి జాబ్ కావాలంటూ రిప్లై ఇచ్చాడు. ఇదే ఆసరాగా చేసుకున్న సదరు వ్యక్తి యూట్యూబ్ లింక్ పంపి, లైక్ చేసి, షేర్ చేయాలని చెప్పి స్క్రీన్ షాట్ తీసి పెట్టమన్నారు. దీంతో సదరు వ్యక్తి చెప్పిన ట్లుగానే స్క్రీన్ షాట్ తీసి పెట్టాడు. ఇలా మూడు సార్లు టాస్కులు ఇచ్చాడు. టాస్కు లు కంప్లీట్ అయ్యాక రూ.150 విత్‌డ్రా కోడ్‌ను పంపారు. విత్‌డ్రా చేసుకు నేందుకు బాధితుడు టెలీగ్రామ్ ప్రొఫైల్ లింక్‌ను క్లిక్ చేసి ఓ లేడీని కాంటాక్ట్ అయ్యి తన విత్‌డ్రా కోడ్ తెలియజేయాల నడంతో కోడ్‌ను చెప్పి విత్‌డ్రా చేసు కునేలా సహకరించి నమ్మించారు. ఇందుకు కొంత ఇన్వెస్ట్‌మెంట్ పెడితే మరిం త డబ్బు వస్తుందని చెప్పారు.దీంతో బాధితుడిని దఫాదఫాలుగా సుమారు రూ.12లక్షల వరకు డబ్బు స్వాహా చేశారు. దీంతో బాధితుడు 1930కు కాల్ చేసి సమాచారం అందించాడు. జిల్లాలో ఇదే తరహాలో మరో వ్యక్తి రూ. 32 లక్షల వరకు మోసపోయినట్లు పోలీసులు గుర్తిం చారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఏదై నా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కు సమాచారం అందిస్తే పోలీసులు చర్య లు తీసుకుని, మోసగించకుండా డబ్బును కాపాడేందుకు సహకారం అందిస్తారని తెలిపారు.

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత

బాధితుడికి ఫోన్‌ను అప్పగిస్తున్న కురవి ఎస్సై గోపి

కురవి, మే 15: కురవి గ్రామం విద్యుత్ లైన్‌మెన్‌గా వెంకటేశ్ కొన్ని రోజుల క్రితం బైక్‌పై వెళ్తుండగా ఫోన్ జేబులో నుంచి జారి కిందపడింది. బాధి తుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫోన్ ఆచూకీ గుర్తించి ఎస్సై గోపి, కానిస్టే బుల్ నరేశ్ బుధవారం బాధితుడికి ఫోన్‌ను అప్పగించారు. సెల్‌ఫోన్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకో వాలని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని బాధితులకు అందజేయనున్నట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు, ఒక ఆవు మృతి

మృతిచెందిన గేదెలు, పక్కన ఆవు

గార్ల, మే 15: విద్యుత్ షాక్‌తో రెండు గేదె లు, ఒక ఆవు మృత్యువాతపడిన ఘటన పూమ్యాతండా, గార్లచెరువు సమీప పొలంలో బుధవారం జరిగింది. పూమ్యా తండాకు చెందిన ఖాజాపఠాన్‌కు చెందిన రెండు గేదెలు మేతకు వెళ్లి గార్ల చెరువు సమీపంలో ఉన్న పొలం వద్ద ట్రాన్స్ ఫార్మర్లు వైర్లు తాకి విద్యుత్ షాక్‌తో మృతిచెందాయి. మరో రైతు ఆవు కూడా విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు.

రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

కాశీబుగ్గ, మే 15: వర్షాకాలం ప్రారం భం కానున్నందున రైతులు సమయాత్తం కావాల్సిన అవసరం ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ సహ పరిశోధనా సంచాలకుడు డాక్టర్ రావుల ఉమారెడ్డి సూచించారు. బుధ వారం ఆయన వ్యవసాయ భూములను పరిశీలించారు. వేసవిలో లోతు దు క్కులు చేయాలని, పంట అవశేషాలను కాల్చ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అవసరం ఉన్నచోట మృత్తిక పరీక్ష చేసుకోవాలని, తద్వారా ఎరువులను క్రమపద్ధతిలో వేసుకునేందుకు వీలవుతుం దన్నారు. పచ్చిరొట్టను (జీలుగ, జనుము, పిల్లి పెసర) సాగు చేసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు లేదా అనుభవం ఉన్న ఆదర్శ రైతుల నుంచి పూర్తి సమాచారం తీసుకొని పంట రకా లను ఎంపిక చేసుకోవడం ఉత్తమమ న్నారు. చిన్నచిన్న జల్లులు పడగానే చాలా మంది రైతులు తొందరపడి పంట సాగు చేస్తుంటారని గుర్తుచేశారు. దీనివల్ల భూమిలో ఉండే అధిక వేడికి విత్తనాలు మొలకెత్తవని వివరించారు. ఎర్ర చెలక నేలలైతే 70 మి.మీ., నల్లరేగడి నేలలైతే 60 మి.మీ వర్షపాతం నమోదైతేనే విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. రైతులంతా ఒకేరకమైన హైబ్రిడ్ విత్తనాలను ఎంచుకో వడంపై మొగ్గుచూపుతున్నారని, అలా కాకుండా ఏ రకం హైబ్రిడ్ ఎంచుకున్నా యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి వస్తుందన్నారు.

గ్రాండ్ టెస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 15 : సివిల్స్, గ్రూపు-1 ప్రిలిమ్స్-2024 ప్రవేశ పరీక్షకు జిల్లా నుంచి హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు స్టడీ సర్కిల్ స్టేట్ డైరె క్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31 తేదీల్లో గ్రూపు-1 గ్రాండ్ టెస్టును హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సివిల్స్ గ్రాండ్ టెస్టును హైదరాబాద్‌లోని సైదాబాద్ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 23, 26, 28, 30, జూన్ 10, 12 తేదీల్లో నిర్వహి స్తామన్నారు. వివరాలకు 040-27077929,24071178లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
jobs Apply Now!
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME
I, Gorantala Satish S/o Gorantala Sammaiah (Father Name) Gorantala Sammakka (Mother Name) Gorantala Mamatha (Wife Name) etc., lately called Gorantala Sateesh (Old Name) S/o Gorantala Sammaiah (Father Name) Gorantala Sammakka (Mother Name) Gorantala Mamatha (Wife Name) and R/o H.No. 11-14-61, 'O' City, Kashibugga, Warangal and Solemnly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నీడ లేదు.. నీళ్లు లేవు

- 'ఉపాధి' పనుల చోట సౌకర్యాలు నిల్
- ఇబ్బందులు పడుతున్న కూలీలు
- జిల్లాలో జోరుగా ఉపాధి హామీ పనులు

లింబ్యా తండాలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలు (ఫైల్)

డోర్నకల్, మే 15: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ పనులు ముగియడంతో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కానీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో మండుటెండలో పనులు చేస్తున్నారు. సౌకర్యాలు కల్పిం చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పని జరిగే ప్రదేశాల్లో టెంట్ (గ్రీన్ మ్యాట్), తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. పనులు ప్రారంభమై నెల రోజులు గడుస్తుండగా జిల్లాలో 461 గ్రామ పంచాయతీల్లో చాలాచోట్ల సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వేసవిలో ఎండ మండుతూ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. దీంతో పలుచోట్ల వడదెబ్బ తగిలి కూలీలు అస్వస్థతకు గురవుతున్నారు. పని చేసేటప్పుడు కాలిపై గడ్డపార పడినా, విషపురుగులు కాటేసినా ప్రాథమిక చికిత్స కోసం కిట్ అందుబాటులో ఉంచడం లేదు. అధికారులు స్పందించి వసతులు కల్పిం చాలని కూలీలు కోరుతున్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం..

ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాల్లో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయా లని ఆదేశించింది. ప్రజలకు, ఉపాధి హామీ కూలీల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లకు కేటాయించింది. కానీ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ పని జరిగే ప్రదేశాలకు తీసుకురావడం లేదు. వైద్య సిబ్బందికి పలుమార్లు జిల్లా వైద్యాధికారులు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని ఆదేశించినా పెడచెవిన పెడుతున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది వైద్యాధికారులు తనిఖీకి వస్తున్నప్పుడు మాత్ర మే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ పని జరిగేచోట ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.

ఎండలోనే పనులు చేయాల్సి వస్తోంది

బయట కూలీ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పనికి వస్తున్నాం. పనిచోట ఎండలో ఎంత కష్టమైనా తప్పని పరిస్థితుల్లో చేస్తున్నాం. అధికా రులు టెంట్, తాగునీటి సౌకర్యం కల్పించడం లేదు. వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున్న ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలి.

- పగిళ్ల మహేశ్, సీతంపేట, ఉపాధి హామీ కూలీ

వెంటనే నీడ ఏర్పాటు చేయాలి

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేవు. మండుటెండలో పని చేస్తూ అస్వస్థతకు గురవుతున్నారు. కూలీలకు కనీస సౌక ర్యాలు కల్పించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. కూలీలు ఇంటి నుంచి తీసుకొచ్చే మంచినీళ్లు ఒక్కసారికే అయి పోతున్నాయి. దాహాన్ని ఆపుకుని మరీ పనులు చేస్తున్నారు. తాగేందుకు అధికారులు కనీసం నీళ్లయినా ఏర్పాటు చేయాలి.

- ఉప్పెనపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలి


వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధికారులు

మహబూబాబాద్, మే 15 : ఈ నెల 27న నిర్వహించే నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కలకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలని అడిష నల్ సీఈవో లోకేశ్‌కుమార్ సం బంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్, జాయిం ట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి హైదరాబాద్ నుంచి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడీవోసీలోని వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్ అద్వైత్‌కు మార్‌సింగ్, అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు తమ జిల్లాలోని బ్యాలెట్ బాక్సులను తయారు చేసుకుని ఉంచుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని, రోజు వారీ నివేదికలు ఎప్పటికప్పుడు పంపాలన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో అవస రమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహబూబా బాద్ ఆర్డీవో అలివేలు, డీపీవో, ఎలక్షన్ విభాగం సూప రింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, మే 15 : మండలంలోని కొ రిపెల్లికి చెందిన తాళ్లపెల్లి నవీన్ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను క్రాంతి దళ్ వ్యవస్థాకుడు డాక్టర్ సంగంరెడ్డి పృథ్వీ రాజ్ బుధవారం పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంత్రిదళ్ ప్రతినిధులు సత్యం, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న పృథ్వీరాజ్

కొనుగోలు కేంద్రంలో దోపిడీపై విచారణ

'నమస్తే' కథనానికి స్పందన

కొనుగోలు కేంద్రంలో విచారణ చేస్తున్న ఏపీఎం రమణాచారి

పెద్దవంగర, మే 15 : మండలంలోని కొరిపల్లి ఐకేపీ కొను గోలు కేంద్రంలో నిర్వాహకుల ఇష్టారాజ్యంపై 'అంతా దోపిడీ!' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో బుధవారం ప్రచురి తమైన కథనంపై అధికారులు స్పందించారు. జిల్లా ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఏపీఎం రాచకొండ రమణాచారి విచారణ చేపట్టారు. కొనుగోలు కేంద్రంలో మహిళా సంఘాల కమిటీ సభ్యులు నిర్వహించే రికార్డులను పరిశీలించి, ధాన్యాన్ని తరలించిన మిల్లుకు రైతులతో కలిసి వెళ్లి క్షేత్రస్థా యిలో జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. తరుగుతో నష్ట పోయిన రైతులకు వారి ఖాతాల్లోకి నగదును చెల్లించేలా వెంటనే చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. అదనపు వసూళ్లు జరిగినది వాస్తవమేనని, పూర్తి విచారణ తర్వాత జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించే కమిటీ సభ్యు లకు అందించే కమీషన్‌లో కోత విధించనున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రాఘవపురాన్ని సందర్శించిన కేంద్ర బృందం

పారిశుధ్యం, నీటిగుంటల పరిశీలన

రాఘవపురంలో ఈజీఎస్ పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

పాలకుర్తి, మే 15 : మండలంలోని రాఘవపురం గ్రామాన్ని బుధవారం కేం ద్ర బృందం అధికారులు సందర్శిం చారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేంద్ర గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ బిజయకేతన్ మహంతి, సెంట్రల్ వాటర్ కమిషన్ డీఈ శ్రీచైతన్య, జనగామ డీఆర్ డీవో ప్రాజెక్ట్ అధికారి వీరన్న చేరుకున్నా రు. వీరికి ఎంపీడీవో ఏ రాములు, ఎంపీ పీ నల్లా నాగిరెడ్డి, ఏపీవో మంజుల, స్పెష ల్ ఆఫీసర్ జీవన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్య దర్శి చు క్క లింగయ్యకు స్వా గతం పలికారు. గ్రామంలో ప్రతి ఇంటా ఇంకుడుగుంతలు నిర్మించిన ప్రదేశాలను కేం ద్ర ప్రభుత్వ సెంట్రల్ గ్రౌం డ్ వాటర్ బోర్డు అధికారులు పరిశీ లించారు. నీటి కుంటలను నిర్మించడంతో భూగర్భ జలాలు బాగానే ఉన్నాయని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రతి ఇంటిని పరిశీలించి ప్రజలకు కల్పించిన మౌలిక వసతు లను తెలుసుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, చేతి పంపుల వద్ద ఇంకుడుగుంతల ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం స్థానికంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఐదేళ్ల జైలు

కురవి, మే 15: మండలంలోని తట్టుప ల్లిలో 2018లో జరిగిన హత్య కేసులో నిం ది తుడికి మహబూబాబాద్ జిల్లా జడ్జి బుధ వారం ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరి మానా విధిస్తూ తీర్పునిచ్చారు. చిన్నగూ డూరు మండల కేంద్రానికి చెందిన గంట నవీన్, మరిపెడ మండలం చిల్లంచర్లకు చెందిన దూడపాక ప్రశాంత్ 2018వ సంవ త్సరం కురవి మండలం తట్టుపల్లికి చెందిన ఎడవెల్లి వెంకన్న ఇంట్లో ఫంక్షన్‌కు హాజర య్యారు. మద్యం తాగిన మత్తులో ఆరుబ యట ఇద్దరు గొడవ పడగా ప్రశాంత్ మృతుడు నవీన్‌ను నెట్టేయగా తలకు తీవ్రగా యమై మృతిచెందాడు. కేసు నమోదు చేసు కున్న ఆ సమయంలోని సీఐలు ముత్తి లింగం, వెంకటరత్నం విచారణ చేపట్టారు. కురవి ఎస్సై గోపి, కోర్టు కానిస్టేబుల్ తేజా వత్ దేవ సాక్షులను ప్రవేశపెట్టగా పీపీ పద్మా కర్‌రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు విన్న జిల్లా జడ్జి పీ చంద్ర శేఖర్ ప్రసాద్ దూడపాక ప్రశాంత్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించారు.

అధికారులకు కొత్త ఫోన్ నంబర్లు

జనగామ చౌరస్తా, మే 15 : ఉద్యానవన, పట్టు పరిశ్రమలశాఖ జిల్లా అధికారులకు కొత్తగా ఎయిర్‌టెల్ సిమ్ కార్డులను ప్రభు త్వం అందజేసింది. జిల్లా ఉద్యాన, పట్టు పరి శ్రమ అధికారి కేఆర్ లత ఫోన్ నంబర్ 8977714093, జనగామ నియోజకవర్గ ఉద్యాన అధికారి జే రవికాంత్ నంబర్ 8977714094, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అధికారి జీ ధీరజ్ ఫోన్ నంబర్ 897771 4095 కొత్తగా అందుబాటులోకి వచ్చినట్లు వారు తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించిన సలహాల కోసం రైతులు సం బంధిత అధికారులను ఈ ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బైక్‌ల నుంచి పెట్రోల్ చోరీ

పెట్రోల్ తీసుకెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి

స్టేషన్ ఘన్‌పూర్, మే 15 : మం డల కేంద్రంలోని మోడల్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి బైక్‌ల నుంచి పెట్రోల్ చోరీకి పాల్పడ్డాడు. బాధి తులు తెలిపిన వివరాల ప్రకారం.. మోడల్ కాలనీకి చెందిన గట్టు కరు ణాకర్, పులి వినయ్ కుమార్ వారి ద్విచక్ర వాహనాలను రోజు మాదిరి గానే సోమవారం రాత్రి ఇళ్ల ముం దు పార్క్ చేశారు. ఈ క్రమంలో అర్ధరాత్రి 12.20 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి రెండు వాహనాల్లోని నాలుగు లీటర్ల పెట్రోల్‌ను చోరీ చేశాడు. మంగళవారం ఉదయం వాహనదారులు బైక్‌లను తీసుకెళ్లేం దుకు యత్నించగా స్టార్ట్ కాలేదు. అనుమానంతో పెట్రోల్ ట్యాంకులు చూడగా ఖాళీగా కనిపించాయి. అక్కడున్న సీసీ కెమెరా ఫుటేజీ పరి శీలించగా గుర్తు తెలియని వ్యక్తి పెట్రోల్‌ను చోరీ చేసినట్లు కనిపిం చింది. దుండగులను గుర్తించి కఠి నంగా శిక్షించాలని వాహనదారులు పోలీసులను కోరారు.

కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నిరంజన్

హనుమకొండ చౌరస్తా : కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్ అసి స్టెంట్ ప్రొఫెసర్(కాంట్రాక్ట్) బైరి నిరంజన్ శ్రీనివాస్ వర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన సుబేదారి పీజీ కాలేజీలో పని చేస్తున్నారు.

ఎన్నికల సిబ్బంకి సమాన రెమ్యునరేషన్ చెల్లించాలి

కలెక్టరేట్ ఏవోకు వినతి

కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, మే 15 : పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉద్యోగ, ఉపాధ్యాయు లకు ఇతర జిల్లాల మాదిరిగానే సమాన రెమ్యునరేషన్ చెల్లించాలని జిల్లా ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయ కులు కోరారు. ఈ మేరకు బుధవారం పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించిన వారికి ఇతర జిల్లాల కంటే తక్కువ రెమ్యునరేషన్ చెల్లించారని, ఎన్నికల కమిష న్ ఆదేశాల మేరకు కాకుండా పీవో, ఏపీవోలకు రూ. 2,550, సిబ్బందికి రూ. 1,750 చొప్పున మాత్రమే చెల్లించారని వివరించారు. మిగతా జిల్లా ల మాదిరి గానే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆ ర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభా కర్, శ్రీనివాస్ ఉప్పలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

చిన్న కిష్టాపురంలో నిరసన తెలుపుతున్న మహిళలు

తాగునీటి కొరతపై నిరసన

గార్ల, మే 15 : మండలంలోని చిన్న కిష్టాపురం, దేశ్యా తండా, మంగళి తండాల్లో నెల రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో మహిళలు వ్యవసాయ బావి వద్దకు బిందెలతో నీళ్లు తెచ్చు కుంటున్నారు. నీటి ఎద్దడిపై అధికారులకు సమాచారం ఇచ్చినా ప ట్టించుకోవడం లేదని మహిళలు వాపోతున్నారు. ఈ విషయంపై న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఖాళీ బిందెలతో నిర సన తెలిపారు. డివిజన్ కార్యదర్శి జీ సక్రు, మహిళలు పాల్గొన్నారు.

పెరుమాండ్ల సంకీసలో ఉచిత వైద్య శిబిరం

డోర్నకల్, మే 15 : పెరుమాండ్ల సంకీసలో ఎల్షద్దాయ్ చర్చి వద్ద ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జీపీ కమల్‌కుమార్, సాత్విక్ కమల్ రోగులకు వైద్య నిపుణులతో ఉచిత పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా 400 మందికి ఉచితంగా రక్త, బీపీ, షుగర్, కంటి, దంతాలు, కంటి పరీక్షలు, ఎక్స్-రే, ఈసీజీ తీసి ఉచితంగా మందులు అందజేశారు.


పెద్దమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎన్ఆర్ఐ వినయ్‌బాబు

పెద్దమ్మతల్లికి పంచలోహ కిరీటం

మహబూబాబాద్ రూరల్, మే 15 : మున్సిపాలిటీ పరిధి గోపా లపురంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహానికి పంచ లోహ కిరీటాన్ని ఎన్ఆర్ఐ స్టూడెంట్ గుండెల వినయ్‌బాబు బుధ వారం అందజేశారు. పెద్దమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.26 వేల విలువైన పంచ లోహ కిరీటాన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు అతడిని అభినందించి ఘనంగా సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ గుండెల రాజు, సారయ్య, వెంకన్న, అశోక్, నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీనివాస్

తొర్రూరు, మే 15 : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని జడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశా రు. బుధవారం ఆయన మాట్లాడుతూ సకాలంలో కాంటా పెట్టక, మిల్లులకు తర లించేందుకు లారీలు, డీసీ ఎంలు ఏర్పాటు చేయక రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మద్దతు ధర రూ.500 ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వం కనీసం రైతు పండించిన పంటను కొనుగోలు చేయడం లేదన్నారు. కొను గోలు కేంద్రాల్లో రాసులు పోసుకుని రైతులు ఇబ్బందులు పడు తున్నా అధికారులు, ఎమ్మెల్యే స్పందించకపోవడం దురదృష్టకరమ న్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం కళ్లముందే తడిసి ముద్దయి అమ్ముకోలేక అవస్థలు పడుతూ దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా మార్కెటింగ్ శాఖ అధికా రులు, జిల్లా యంత్రాంగం స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఓపీ గది

జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

మహబూబాబాద్, మే 15: జిల్లా దవాఖానలో ట్రాన్స్‌జెండర్ల ఓపీ కోసం ప్రత్యేక గది ప్రారంభించినట్లు ఓ ప్రకటనలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. బు ధవారం జిల్లా ఆస్పత్రిలోని ఓపీ గది, ఓపీ సెక్షన్‌ను గ్రౌండ్‌ఫ్లోర్‌లో